మీ వార్త మాకు పంపండి: 92949 92992

05.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 55

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

పేజీలు 5





(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)
ఎట్టకేలకు లోక్‌సభ ఫలితాలు విడుదలయ్యాయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన బీజేపీ అభ్యర్థి బంపర్ మెజార్టీతో గెలుపొందారు. గతంలో నెలకొన్న చరిత్రలన్నింటినీ తిరగరాశారు. ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తనదైన శైలిలో రాకెట్ స్పీడ్‌లా దూసుకెళ్లారు. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్ గేర్‌లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకుపైగా ఓట్లు పోలవగా, అందులో శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అత్యధిక మెజారిటీ సాధించారు. 2006 ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు 2,01,581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్‌కు 2,05,007 ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు ఇవే అత్యధిక ఓట్లు. తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2,25,209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు.

2,3



# సంజయ్.. ఆల్ టైం రికార్డ్

మెజారిటీ 2,25,209

కరీంనగర్ ఎంపీగా బండి బంపర్ విక్టరీ

రికార్డు సృష్టించిన సంజయ్ కుమార్

కరీంనగర్ చరిత్రలో భారీ మెజార్టీ

పెద్దపల్లిలో హస్తం హవా గడ్డం వంశీ కృష్ణ జయకేతనం



## పెద్దపల్లిలో వంశీ జయకేతనం

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గడ్డం వంశీ కృష్ణ జయకేతనం ఎగురవేశారు. లక్షా 31 వేల ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. మంచి ర్యాల, జగిత్యాల, పెద్దపల్లి.. ఇలా మూడు జిల్లాలోని 7 శాసనసభ నియోజకవర్గా లు పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి లోకి వస్తాయి. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున కాకా మనవడు గడ్డం వంశీకృష్ణ పోటీ చేయగా.. బీఆర్ ఎస్ నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బరిలో నిలిచారు. గోమాస్ శ్రీనివాస్‌కు బీజేపీ టికెట్ కేటాయించిం ది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్ సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. పెద్దపల్లి లోక్‌సభ స్థానం ఏర్పడిన తర్వా త 15 సార్లు ఎంపీ ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్ తొమ్మిది సార్లు విజయం సాధించింది. పెద్దపల్లిని కాంగ్రెస్ కంచుకోటగా మార్చుకుంది. పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మొత్తానికి మొత్తం కాంగ్రెస్ పార్టీనే గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసేసింది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి స్థానాలను అన్నదమ్ములు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి గెలుచుకోగా.. మంచిర్యాల ఎమ్మెల్యేగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గెలుపొందారు. ఇక ధర్మపురి ఎమ్మెల్యేగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలిచారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నుంచి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మంథని నుంచి డి.శ్రీధర్ బాబు, పెద్దపల్లి నుంచి చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. రేవంత్ రెడ్డి కేబినెట్లో శ్రీధర్ బాబు ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# సంజయ్ ఆల్ టైం రికార్డ్

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)**
ఎట్టకేలకు లోక్‌సభ ఫలితాలు విడుదలయ్యాయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన బీజేపీ అభ్యర్థి బంపర్ మెజార్టీతో గెలుపొందారు. గతంలో నెలకొన్న చరిత్రలన్నింటినీ తిరగరాశారు. ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తనదైన శైలిలో రాకెట్ స్పీడ్‌లా దూసుకెళ్లారు. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్ గేర్‌లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకుపైగా ఓట్లు పోలవగా, అందులో శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అత్యధిక మెజారిటీ సాధించారు. 2006 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు 2,01,581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్‌కు 2,05,007 ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు ఇవే అత్యధిక ఓట్లు. తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2,25,209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు.

**గత ఎన్నికల్లో 89 వేలకు పైగా మెజార్టీ**
2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌కి 89,508 ఓట్ల మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు.. ఈసారి అనూహ్యంగా అంతకు మూడు రెట్లు ఓట్లు(2 లక్షల 25వేల పైచిలుకు ఓట్లు) కట్టబెట్టి తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17,97,150 మంది ఓటర్లుండగా.. 13,03,690 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మంగళవారం ఉదయం 8 గంటలకు ఆరంభమైన ఓట్ల లెక్కింపులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కాకుండా మొత్తం 24 రౌండ్లు లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ సహా తొలి రౌండ్ నుండే బండి సంజయ్ ఆధిక్యత కనబర్చారు. మొత్తం 24 రౌండ్లకు గాను 22 రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో తొలుత వెనుకబడినప్పటికీ.. క్రమేపి మెజారిటీ సాధిస్తూ వచ్చారు. అంతిమంగా 2,25,209 ఓట్లు సాధించి అఖండ విజయాన్ని అందుకున్నారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల విషయానికొస్తే.. బండి సంజయ్ తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానం కోసం పోటీ పడాల్సిందేనంటూ పదేపదే చెప్పుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఈ రెండు పార్టీల అభ్యర్థులు తొలి నుండి చివరి దాకా రెండో స్థానం కోసమే నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడటం విశేషం. చివరిదాకా రెండు పార్టీలు పోటీ పడినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ 27.41 శాతం ఓట్లు(3,59,907 ఓట్లు) సాధించి రెండో స్థానంలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ 21.49 శాతం ఓట్లతోనే (2,82,163 ఓట్లు) సరిపెట్టుకోవడం విశేషం.


**అభిమానుల ఆనందకేళి**
మరోవైపు.. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకవైపు వర్షపు చినుకులతో బండి సంజయ్ ను ఆశీర్వదిస్తున్న సమయంలో వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్సారార్ కాలేజీ వద్దకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, తీన్మార్ డ్యాన్సులు వేస్తూ... బండి  సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. కొందరు కార్యకర్తలు బండి సంజయ్ ను భుజాలపైకి ఎత్తుకుని చిందులు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యకర్తల ఆనందోత్సవాలు, భారీగా తరలివచ్చిన సంజయ్ అభిమానులతో కరీంనగర్-జగిత్యాల రోడ్డు కిక్కిరిసిపోయింది.

**పెద్దపల్లి వంశీ జయకేతనం**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గడ్డం వంశీ కృష్ణ జయకేతనం ఎగురవేశారు. లక్షా 31 వేల ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి.. ఇలా మూడు జిల్లాలోని 7 శాసనసభ నియోజకవర్గాలు పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోకి వస్తాయి. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున కాకా మనవడు గడ్డం వంశీకృష్ణ పోటీ చేయగా.. బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బరిలో నిలిచారు. గోమాస్ శ్రీనివాస్‌కు బీజేపీ టికెట్ కేటాయించింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్ సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. పెద్దపల్లి లోక్‌సభ స్థానం ఏర్పడిన తర్వాత 15 సార్లు ఎంపీ ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్ తొమ్మిది సార్లు విజయం సాధించింది. పెద్దపల్లిని కాంగ్రెస్ కంచుకోటగా మార్చుకుంది. పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మొత్తానికి మొత్తం కాంగ్రెస్ పార్టీనే గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసేసింది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి స్థానాలను అన్నదమ్ములు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి గెలుచుకోగా.. మంచిర్యాల ఎమ్మెల్యేగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గెలుపొందారు. ఇక ధర్మపురి ఎమ్మెల్యేగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలిచారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నుంచి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మంథని నుంచి డి.శ్రీధర్ బాబు, పెద్దపల్లి నుంచి చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. రేవంత్ రెడ్డి కేబినెట్లో శ్రీధర్ బాబు ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



## తెలుగుదేశం సంబరాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు  సంబరాలు జరుపుకున్నాయి.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు,అనంతరం తెలుగుదేశం పార్టీ కరీంనగర్  నియోజక పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అన్నాది నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజనరీ గల్ల నాయకుడని ,నాలుగవ సారి ముఖ్యమంత్రి గా అధికారం చేపట్టబోవడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు .పార్టీ నాయకుల,కార్యకర్త ల కృషి అమోఘం అన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లోజి,కేతిరెడ్డి మల్లారెడ్డి,ఇస్మాయిల్, దొ మ్మాటి లక్ష్మణ్, ఏర్రోజు కిషన్ వెంకటి,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# నన్ను ఓడించాలని కుట్ర చేస్తే.. కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది

**కరీంనగర్ ప్రజలు దమ్మేందో చూపారు**

**6 గ్యారంటీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ అంతు చూస్తాం**

**కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా..**

**మోదీహవాతోనే ఇంతటి మెజారిటీ దక్కింది**

**కాంగ్రెస్ విష ప్రచారంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ మెజారిటీ తగ్గింది**

**ఎన్నికల ఫలితాల అనంతరం బండి సంజయ్ వ్యాఖ్యలు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** 'బండి సంజయ్ గలీజోడు... ముస్లింలంతా ఏకమై ఆయనను ఓడించాలని కేసీఆర్ పిలుపునిచ్చిండు... ఏమైంది.. అందరూ ఏకమై నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కేసీఆర్ అడ్రస్సే గల్లంతు చేశారు"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. తనను ఓడించేందుకు ఒక వర్గం ఓట్లను ఏకం చేయాలనుకున్న కేసీఆర్, కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కరీంనగర్ ప్రజల దమ్ము చూపారని కొనియాడారు...కరీంనగర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హవాతోనే తనకు ఇంతటి మెజారిటీ దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడి ఆ పార్టీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం బండి సంజయ్ ఎస్సారార్ కళాశాల వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. 'కరీంనగర్ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా ధన్యవాదాలు. తొలిసారి నన్ను 89 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిస్తే.. ఈసారి అంతకంటే అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి నాపై నమ్మకం ఉంచి మరోసారి మీకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు మీ అందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇది ప్రజా విజయం.. ఈ విజయం బీజేపీ కార్యకర్తలకే అంకితం. మోదీగారి అద్భుతమైన పాలనను గుర్తించి ప్రజలు కట్టబెట్టిన విజయమిది. కరీంనగర్ సహా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలనే లక్ష్యంతో నాకు భారీ మెజారిటీ అందించారు' అని ఉద్వేగం అయ్యారు.

**తెలంగాణ అంతటా మోదీ హవా**

'తెలంగాణ అంతటా మోడీ హవా కొనసాగింది. లేకుంటే ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు.. ఇతర పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక తప్పుడు ప్రచారాలు చేసినా, కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా, తమవాడిగా భావించి ఆదరించి ఓటేసినందుకు అందరికీ పాదాభివందనాలు. కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా. ఈ విజయం కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, మోదీకి అంకితం. గత 3 నెలలుగా కార్యకర్తలు అన్నీ వదులకుని శ్రమించి నా గెలుపు కోసం పనిచేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నేను పోరాడిన తీరు, కరోనా టైంలో సేవ చేసిన తీరు. పాదయాత్రతోసహా ప్రజాహిత యాత్ర చేసిన తీరును గమనించి ఆదరించినందుకు సంతోషంగా ఉంది. రాబోయే రోజుల్లోనూ అదే పంథాను కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉంటా. తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలుసహా హామీలన్నీ అమలు చేయించేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన ముందుండి కొట్లాడతాం. కాంగ్రెస్ మెడలు వంచైనా సరే హామీలను అమలు చేయిస్తాం.. అందుకోసం ప్రజల పక్షాన ఉధృత ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నాం. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా....మీరు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.. 6 నెలలు దాటింది. మరో 3 నెలలు టైమిస్తున్నాం.. ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీలతోసహా హామీలన్నీ అమలు చేసి తీరాలి. లేనిపక్షంలో ప్రజలందరినీ ఏకం చేస్తాం... తెగించి కొట్లాడతాం. కాంగ్రెస్ సంగతి చూస్తాం. మా లక్ష్యం నెరవేరింది. బండి సంజయ్ కు ఓటేస్తే... ఆయన మోదీకి ఓటేస్తారని నమ్మకంతో గెలిపించారు. తద్వారా నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రదాని కాబోతున్నరు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గతంకంటే ఎక్కువ నిధులు తీసుకొస్తా. మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. కరీంనగర్‌లో ఒక వర్గం మళ్లీ ఒక్కటై నన్ను ఓడించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వాళ్ల ఓట్ల కోసం కక్కుర్తి పడ్డారు. కేసీఆర్ సైతం కరీంనగర్ కు వచ్చి ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. చివరకు ఏమైంది? కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేశారు. కేసీఆర్ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక మెజారిటీ తనకు కట్టబెట్టి కరీంనగర్ ప్రజలు ఓటు బ్యాంకు దమ్మేందో చూపెట్టారు. దయచేసి ముస్లిం వర్గం ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిమ్ముల్ని ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. దయచేసి అన్ని వర్గాలను సమానంగా చూడాలన్నదే తన అభిమతం. నా వర్గాన్ని తక్కువ చేస్తే అంతు చూస్తాం... రాబోయే రోజుల్లో రాబోయేది మోదీ రాజ్యమే. రామరాజ్యమే' అని కొనియాడారు.

**రిజర్వేషన్లు ఎత్తివేస్తారని విషప్రచారం**

రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఇండీ కూటమి దేశవ్యాప్తంగా విష ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని బండి సంజయ్ విమర్శించారు. 'ఇంటికో లక్ష రూపాయలు అకౌంట్లో వేస్తామంటూ సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసింది. వాళ్లకు దేశం ఎటుపోయినా సంబంధం లేదు. రాజకీయ లబ్ధి కోసం ఎన్నడూ చేయనన్ని కుట్రలు చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. దక్షిణ భారతం, ఉత్తర భారతం అంటూ దేశాన్ని చీల్చేందుకు కూడా వెనుకాడలేదు.. వీటితో ప్రజలు అయోమయానికి గురయ్యారు. లేకుంటే ఎన్డీఏకు 4 వందల సీట్లు వచ్చేవి. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించి బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టారు' అని అన్నారు.











# పర్యవేక్షణ లోపం.. కస్టమర్లకు శాపం..

**ఇష్టానుసారంగా సూపర్ మార్కెట్ల నిర్వహణ**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామం మండలం కాకున్నా వ్యాపార వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. దాదాపు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా నిలిచింది. దీనికి తోడుగా గ్రామంలో పెద్ద వ్యాపారస్తులు సైతం పెట్టుబడులు పెట్టడానికి వెనకాడడం లేదంటే ఈ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవాలి. ఇది ఇలా ఉండగా గ్రామంలో కిరాణ షాపులు మారుమూలన పడగా వాటిని తలదన్నేలా సూపర్ మార్కెట్లు ఎటువంటి సేఫ్టీ పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఒక సూపర్ మార్కెట్ పెట్టాలంటే పార్కింగ్, ఫైర్ అండ్ సేఫ్టీ ఎంతో అవసరం. కానీ ఈ గ్రామంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటే ఈ వ్యాపారులకు ఎవరు చేతులు కలిపారన్నదే అంతుచిక్కకుండా ఉన్నది. దీనికి తోడుగా అధికారులు సైతం వంత పాడుతున్నారని కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది. సూపర్ మార్కెట్ల ముందు పార్కింగ్ లేక రోడ్డుపైనే వాహనాలు నిలపడంతో అటువైపుగా వచ్చే వాహనాలు సైతం చూడకుండా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకు తోడు సూపర్ మార్కెట్లు కనీస రూల్స్ పాటించకుండా ఇస్తానుసారంగా నడపడంతో పర్యవేక్షణ లోపం కస్టమర్లకు, వాహనదారులకు శాపంగా అనిపిస్తుంది. ఇకనైనా అధికారులు ప్రమాదం వరకు చూడకుండా రూల్స్ కు వ్యతిరేకంగా నడుపుతున్న సూపర్ మార్కెట్లపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇందులో విచిత్రం ఏమిటంటే ఇంత పెద్ద ఎత్తున సూపర్ మార్కెట్ల వ్యాపారం కొనసాగుతున్న కొలతలు తూనికల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు.



# రెండు కిడ్నీలు చెడిపోయి దీనావస్థలో రాజు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రెండు కిడ్నీలు చెడిపోయి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న అభాగ్య యువకుని దీనగాథ ఇది. వివరాల్లోకి వెళితే ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన చుక్క రాజు (27)ది రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబం .కొద్దీ రోజులు ఆటో నడుపుతూ, పెట్రోల్ బంక్ లో పని చేస్తూ జీవిత నావ కొనసాగించగా ఇప్పుడు రెండు కిడ్నీలు చెడిపోవడం తో అతనికుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కి నెట్టబడింది. అతనికి భార్య, 20 నెలల చిన్న పాప ఉంది. ఇటీవల అనారోగ్యానికి గురయి ఆస్పత్రి కి వెళితే రెండు కిడ్నీలు చెడిపోయినట్లు తెలియడం తో ఆస్పత్రిలో జాయిన్ అయి డయాలిసిస్ తో బ్రతుకు నెట్టుకొస్తున్నాడు .అతనికి ఒక కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్ తెల్పడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నాడు. అలాగే ఇతనిది పేద కుటుంబం కావడంతో ఆస్పత్రి ఖర్చులకోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నానరు. ప్రభుత్వం కూడా స్పందించి రాజు వైద్యానికి అయ్యే ఖర్చును భరించి చికిత్స అందించాలని అతని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

# బెజ్జంకి బిజెపి సంబరాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల, బెజ్జంకి మండల బిజెపి అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు బిజెపి శ్రేణులు బెజ్జంకి పురవీధుల్లో ర్యాలీని నిర్వహించి, అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మిఠాయిలను పంచుతూ టపాసులను కాల్చినారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అద్యక్షులు కొప్పురపు నరేందర్ రెడ్డితో పాటుగా, బిజెపి గ్రామ శాఖ అద్యక్షులు సంగ రవి, వేముల శంకర్, శీలం వెంకటేశం, బండిపెల్లి సునీత, లింగాల లావణ్య, బుర్ర కిషన్, గైని రాజు, రామచంద్రం, బొనగం నరేష్, ఏళ్ళం, వడ్లూరి శ్రీనివాస్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బెజ్జంకి మండలంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు 9,788, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు 8,122, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ కు 4,953 ఓట్లు వచ్చాయి. మాంకొండూర్ నియోజక వర్గం లో బిజెపి అభ్యర్థికి 77,282 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 52, 769 ఓట్లు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 32,095 ఓట్లు సాధించినారు. మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీ చేయగా ఒక్క ఇండిపెండెంట్ అభ్యర్థి 1,622 ఓట్లు సాధించగా, నోటాకు 724 రావటం జరిగింది.



**కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండోసారి భారీ మెజార్టీతో విజయం, కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో మూడోసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతున్న సందర్భంగా సిరిసిల్ల గాంధీచౌక్ లో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్, పత్తిపాక సురేష్, కొండ నరేష్, ఎనగంటి నరేష్, గాజుల సదానందం, మోర శ్రీహరి, ఎర్రం విజయ్ పాల్గొన్నారు.**

# సంజయ్ గెలుపుపై సంబురాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షంవర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలంలోని గోపాల్ రావు పేటలో బిజెపి పార్టీ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్ ఆధ్వర్యంలో బాణ సంచాలను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం శ్రీనివాస్ ,నరేష్, ఐలయ్య, రాజు ,మహేందర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

**ముస్తాబాద్‌లో..**

రెండవ సారి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు. సిరిసిల్ల పట్టణంలో బండి సంజయ్ గెలుపుతో బీజేపీ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.





# ఇన్‌స్టాలో రకూల్ అందాలు

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన అందాలను ప్రదర్శిస్తోంది. ఆమె హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లు చాలా మంది దృష్టిని ఆకర్షించాయి. చిక్ బ్లాక్ దుస్తులలో కనిపిస్తూ అందరికీ మత్తెక్కిస్తోంది. సాంప్రదాయ మరియు సమకాలీన అంశాల సమ్మేళనంతో ఈ దుస్తులను ఆధునిక డిజైన్‌ను కలిగి ఉన్నాయి. అద్భుతమైన బ్లాక్ సమిష్టిలో క్లిష్టమైన నమూనాలు మరియు అధిక చీలిక ఉన్నాయి. అంతేకాదు.. బ్లాక్ హార్ట్ ఎమోజీతో పాటుగా, ఫోటో క్యాప్షన్‌లో భాగంగా 'ఎక్కువగా నలుపు అని ఏమీ లేదు' అని ఉంది.

cinema

